RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




# ఎమ్మెల్సీ ఎన్నికల నగారా

- బైఎలక్షన్లకు నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 29న పోలింగ్ నిర్వహణ
- అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు

**గవాక్షం, జనవరి 11( హైదరాబాద్ ప్రతినిధి) :** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాల యం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22 న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్ని కలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది.

# నారాయణ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు
















**కుత్బుల్లాపూర్ -ప్రభాత సూర్యుడు :** సంక్రాంతి అంటే నూతన కాంతి అని, మనమంతా ఆనందోత్సాహాలతో మూడు రోజులపాటు జరుపుకునే దక్షిణ భారతీయుల పండుగ అని గురువారం కుత్బుల్లాపూర్ లో గల నారాయణ స్కూల్ సుచిత్ర బ్రాంచ్ లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే హేమలత అన్నారు. అన్ని పండుగలు తిథి ఆధారంగా ప్రజలు జరుపుకుంటారని సంక్రాంతి మాత్రం సూర్య గమనం ఆధారంతో జరుపుకుంటామని, సూర్యుడు దక్షణాయనం పూర్తి చేసుకుని ఉత్తరాయణం లోకి ప్రవేశించేటప్పుడు ఈ పండుగను జరుపుకుంటామని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల దుస్తుల అలంకరణతో వివిధ వేషాధారణతో పాఠశాలకు వచ్చి ఆటపాటలతో సంతోషంగా సంపురాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏజిఎం పురుషోత్తంరెడ్డి , కోఆర్డినేటర్స్ కిరణ్, దీప్తి, అంబిక, వైస్ ప్రిన్సిపల్ ప్రతిభ, యశోద, పాఠశాల డీన్ సాయి ప్రకాష్, పీఇటి శేఖర్, ఏఓ చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# భారీగా గంజాయి పట్టుబడి

- ప్రైవేట్ బస్సుల్లో ఎక్సైజ్ పోలీసుల విస్తృత తనిఖీలు
- 7.5 లక్షల విలువైన 24 కిలోల గంజాయి స్వాధీనం
- అదుపులో 8 మంది నిందితులు

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** ఆంధ్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి ఇతర రాష్ట్రాలకు ప్రైవేట్ బస్సుల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్ రావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.హనుమంత రావు నేతృత్వంలో గురువారం తెల్లవారు జామున విజయవాడ జాతీయ రహదారి, అబ్దుల్లాపూర్ మెట్ రామోజీ ఫిలిం సిటీ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రైవేటు బస్సులో ప్రయాణిస్తున్న 8 మంది ప్రయాణికుల నుండి స-ుమారు 24 కిలోల గంజాయిని పట్టుకున్నారు. నిందితులను విచారించగా ఆంధ్ర, ఒడిస్సా, ఛత్తీస్గఢ్ లో పలు ప్రాంతాల నుండి తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నారని, వీటి విలువ 7 లక్షల రూపాయల వరకు ఉ ంటుందని తెలిపారు. నిందితులను హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసుల అదుపులోకి తీసుకొని దర్యాప్తు కొనసగిస్తున్నారు. యువత గంజాయి, డ్రగ్స్ మత్తులో పడి తమ బంగారు భవిష్యత్ ను పాడుచేసుకోవద్దని, ఇలాంటి చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ టి.లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సరూర్ నగర్ డిటిఎఫ్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు వెంకన్న, జి.హనుమంతు, జి.సరళ, ఎండీ పాష, ఎల్ హనుమంతు సిబ్బంది పాల్గొన్నారు.






# భరత జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న

- జిల్లా రెవెన్యూ అధికారి సంగీత
- వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు గొప్పవి

**ఇబ్రహీంపట్నం - ప్రభాత సూర్యుడు :** స్వాతంత్ర్య ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని రంగా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు.వడ్డె ఓబన్న 208వ జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేశారు . జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అధికారులు,ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా డీఆర్ఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని,ఆ మహనీయుని స్మరిస్తూ,అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు.బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు.రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు.నల్లమల ప్రాంతం చుట్టూ బ్రిటీష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు,బోయలు,చెంచులు మొదలైన సంచార జాతులకు నాయకత్వం వహించారని,వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంగం అధ్యక్షులు దండుగుల వెంకటరమణ,వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్,వడ్డెర కుల సంఘం నాయకులు వరికుప్పల వెంకటేష్,వరికుప్పల సుధాకర్,దేరంగుల పాండు,పల్లపు నరేష్,దేరంగుల కుమార్,దేరంగుల కృష్ణ,గండికోట రాజు,వరికుప్పల శ్రీశైలం తరగతుల సంక్షేమ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# తుర్కయంజాల్‌లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

- స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకం
- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్

**తుర్కయంజాల్ - ప్రభాత సూర్యుడు :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తితో వడ్డెర వృత్తిదారుల హక్కులు సాధించుకోవాలని వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ అన్నారు.వడ్డెర వృత్తిదారుల సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు ఆధ ర్వంలో గురువారం ఓబన్న జయంతి ఘనం గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కుం చం వెంకటకృష్ణ,పల్లపు విఘ్నేశ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నర్సింహ్మా రెడ్డికి సర్వ సైన్యాధక్ష్యులుగా ఉండి,వీరోచితపోరాటం బ్రిటిష్ వారిపై గెరిల్లా యుద్ధం చేశారన్నారు. వడ్డె ఓబన్న నల్లమల ప్రాంతం చుట్టూ బ్రిటిష్ ఇండియా కంపెనీ కి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు,బోయలు,చెంచులు మొదలైన సంచార జాతులకు న్యాయకత్వం వహించారని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 76 సంవత్సరాలు అవుతున్నా వడ్డెర్లను ఏ ప్రభుత్వం గుర్తించిన దాఖలు లేవని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారి వడ్డె ఒబన్న జయంతి నిర్వహించడం చాలా గర్వంచతగ్గ విషయం అనిఅన్నారు.వడ్డె ఓబన్న బ్రిటిష్ వారు విధించిన అధిక పన్నులు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన మహానుభావుడని అన్నారు. వడ్డెర వృత్తిదారుల సంఘం సామా జికంగా ఆర్థికంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారు అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర ఫెడరేషన్ కు చైర్మన్ నియంచాలని కోరారు.ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వనర్ దేరంగుల రామకృష్ణ మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించి,గుట్టలపై క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు నర్రా బిక్షపతి,ఓర్సు శ్రీనివాస్, దేరంగుల వినయ్, తన్నీరు సైమన్,గండికోట సత్యం,దేరంగుల బాలకృష్ణ,బాయ్ ముత్క శ్రీనివాస్, గండికోట కృష్ణ,వేముల మల్లేష్, వేముల శ్రీను,వేముల విజయ్, ఆలకుంట్ల సందీప్, శ్రీధర్, కృష్ణ, వరికుప్పల శ్రీకాంత్, అంజి,వేముల వాసు, వేముల రాకేష్, శ్రీనివాస్, ప్రసాద్ అనురాగ్ పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాల నాయకుడు మైనంపల్లి

మేడి గణేష్

**చిన్న శంకరంపేట్ (మెదక్ ) -ప్రభాత సూర్యుడు :** జనహృదయ నేత జనం కోసం నిరంతరం కృషి చేసే నాయకులు బడుగు బల హీన వర్గాల నాయకులు మా అన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా మెదక్ పట్టణ కేం ద్రంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి తర్వాత స్థానిక ప్రభుత్వ కళాశా లలో కేక్ కట్ చేశామని నాయకులు మేడి గణేష్ తెలిపారు. అనంతరం ప్రభాత సూర్యుడు ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల క్షేమం కోరే మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్లుగా జీవించాలని సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, బోసు, బట్టి సాయి మోహన్, బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు.

